# ALL INDIA DEMOCRATIC STUDENTS' ORGANISATION(A.I.D.S.O)
## Hyderabad District Commitee

804-B, Kushal Towers, Khairatabad, Hyderabad. 500 004. Ph:23317522 / 7207183589

తేది: 14/07/2016

**ప్రెస్‌నోట్**

**విద్యారంగ సమస్యల పరిష్కారినికై జరిగిన విద్యాసంస్థల బంద్ విజయవంతం.**

ఎడిటర్ గారికి,

---------,

తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా విద్యాసంస్థల బంద్‌ను పురస్కరించుకొని ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రిచాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆపాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని తదితర డిమాండ్ల పై రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బంద్‌ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. బంద్‌లో భాగంగా ఖైరతాబాద్ ,సింకింద్రబాద్, రామాంతాపూర్ మరియు మాసబ్‌ట్యాంక్ తదితర ప్రాంతాలలో ర్యాలీలు, ప్రదర్శనలు నిర్యహించడం జరిగింది. విద్యార్థులందరూ పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన A.I.D.S.O రాష్ట్ర కార్యదర్శి ఆర్.గంగాధర్ ప్రసంగిస్తూ "విద్యారంగం పూర్తిగా ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ గురౌతుందని , ప్రైవేటు పాఠశాలలో విచ్చలవిడిగా ఫీజుల దోపిడి పెరిగిపోయిందని, అలాగే ప్రభుత్వాలు విద్యారంగం పట్ల పట్టింపులేకుండా ఉన్నారనీ, ప్రభుత్వ పాఠశాలల మూసివేత, విలీనాని విరమించుకొని, మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయం చేసే విధంగా పూనుకోవడం జరిగింది. అందుకే బడ్జెట్‌లో స్వల్పంగా నిధులను విద్యారంగానికి కేటాయిస్తున్నారనీ, ఈ కొద్ది మాత్రం అందిస్తున్న విద్యలో కూడా అశాస్త్రీయమైన భావాలు, మతపరమైన భావాలు చొప్పిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారం బలమైన, విస్తృతమైన విద్యార్థి ఉద్యమాలేనని ఈ సంధర్భంగా ఆయన తెలిపారు."

A.I.D.S.O హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జె. మల్లేష్ రాజ్ అధ్యక్షత వహించిగా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ. సత్యనారాయణ, కోశాధికారి జానీ గౌడ్, సభ్యులు పూజిత్‌రాజ్, ప్రతిభ, చైతన్య. నితీష్, వెంకటేష్, రమేష్, నాగరాజు, నాగేష్, తదితరులు మరియు స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.ఎఫ్.ఐ) జిల్లా నాయకులు అల్లూరి దివాకర్, రాజు, మహేష్, వెంకటేష్, నవీన్ మరియు వందల సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అభినందనలతో

(జె.మల్లేష్‌రాజ్)
అధ్యక్షులు
హైదరాబాద్ జిల్లా కమిటీ
A.I.D.S.O